ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో వివిధ తీర్పు సంఘాల పనితీరును మెరుగుపరచే 2026 tribunals సంస్కరణల బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చే బిల్లును ఈరోజు రాజ్యసభలో ప్రవేశపెడతారు.

2. అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో విడదీయలేని అంతర్భాగమని మన దేశం స్పష్టం చేసింది.

3. బ్యాంక్ లు కృత్రిమ మేధను సమగ్రంగా వాడుకోవాలని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పిలుపునిచ్చారు.

4. Durand కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ 135 వ సంచికలో NorthEast United Football Club క్వార్టర్ ఫైనల్స్ కి చేరుకుంది.

------------------------------

**PARLIAMENT**

కేరళ పేరును మార్చడం కోసం 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభ ఈ బిల్లును నిన్ననే ఆమోదించింది. అలాగే నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (సవరణ) బిల్లు, 2026ను కూడా ఈరోజు రాజ్యసభ చేపట్టే అవకాశం ఉంది. లోక్‌సభలో మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి నియంత్రణ) సవరణ బిల్లు, 2026ను ప్రవేశపెట్టనున్నారు. వివిధ అంశాలపై ప్రతిపక్షాల ఆందోళనల కారణంగా నిన్న కూడా పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాలు మళ్లీ అంతరాయానికి గురయ్యాయి. లోక్‌సభ నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

(సవరణ) బిల్లు, 2026ను ఆమోదించగా, రాజ్యసభ ట్రైబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లు, 2026ను ఆమోదించింది. కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. వివిధ ట్రిబ్యునల్స్‌కు చెందిన చైర్‌పర్సన్‌లు సభ్యుల అర్హతలు, సేవా నియామకాలలో పారదర్శకత, ఏకరూపత, స్వయంప్రతిపత్తిని సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, ట్రిబ్యునల్స్ యొక్క నిర్వహణ పనితీరును మెరుగుపరచడం ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం. అలాగే ఒక జాతీయ ట్రిబ్యునల్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఈ చట్టం ప్రతిపాదిస్తోంది. కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026ను లోక్‌సభ ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో కేరళ రాష్ట్ర పేరును కేరళమ్‌గా మార్చాలని ఈ బిల్లు కోరుతోంది. దీనికి సంబంధించి కేరళ శాసనసభ 2024 జూన్‌లో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పలు అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య ఎలాంటి చర్చ లేకుండానే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందాయి.

**NSD**

--------------------------------

**KIRAN RIJIJU**

విద్యార్థుల నిరసనపై చర్చ నుండి ప్రతిపక్షాలు పారిపోతున్నాయని, ఈ అంశంపై సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చెప్పారు. పార్లమెంటు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇచ్చేందుకు హోంమంత్రి అమిత్ షా కూడా సిద్ధంగా ఉన్నారని, అయితే వారు సభ సజావుగా సాగనివ్వడం లేదని శ్రీ రిజిజు తెలిపారు. మరోవైపు, హోంమంత్రి ఈ అంశంపై ప్రకటన చేయకుండా తప్పించుకుంటున్నారని కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.

**S/B – KIRAN RIJIJU**

**NSD**

--------------------------------

**Arunachal Pradesh**

అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని, అంతర్భాగమని ఈ నిర్వివాదాస్పద వాస్తవాన్ని ఏదీ మార్చలేదని భారతదేశం మరోసారి స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో నిన్న మీడియాతో మాట్లాడుతూ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, భారతదేశం చైనా మధ్య సరిహద్దు ప్రాంతాలకు సంబంధించిన విషయాలలో, చైనాతో ద్వైపాక్షిక సంబంధాల సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని న్యూఢిల్లీ ఎప్పుడూ నొక్కిచెప్పిందని తెలిపారు.

**S/B – RANDHIR JAISWAL**

**NSD**

--------------------------------

**PM**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ "ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్"ను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగించనున్నారు. ఈ ఆత్మకథ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జీవన ప్రస్థానం గురించిన వ్యక్తిగత వివరాలను తెలియజేస్తుంది. ఆయన బాల్యం నాటి అనుభవాలు, పోరాటాలు, విజయాల నుండి మొదలుకొని విశిష్టమైన ప్రజా జీవితం, దేశ 14వ రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవల వరకు ఈ గ్రంథం వివరిస్తుంది.

**NSD**

--------------------------------

**PM-INDEPENDENCE DAY**

వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేస్తూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఘనంగా, గర్వంగా జరుపుకోవాలని దేశ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను షేర్ చేస్తూ, దేశ స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని ప్రధాని

విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమం విశేష స్పందనను పొందుతోంది.

**S/B – PM MODI**

**NSD**

-------------------------------

**RBI GOVERNOR**

నూతన ఆవిష్కరణలు, జవాబుదారీతనం  కస్టమర్ల నమ్మకంపై స్పష్టమైన దృష్టితో భారతీయ బ్యాంకులు కృత్రిమ మేధను (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) స్వీకరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ పిలుపునిచ్చారు. ముంబైలో జరిగిన 2026 ఎడిషన్ ఫిబ్యాక్ (FIBAC) సదస్సును ఉద్దేశించి ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడుతూ, క్రెడిట్ డెలివరీ, కస్టమర్ సర్వీస్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, కార్పొరేట్ సామర్థ్యం  మోసాల గుర్తింపును మెరుగుపరచడం ద్వారా ఏఐ భారతీయ బ్యాంకింగ్ రంగాన్ని మార్చివేయగలదని చెప్పారు.

**NSD**

-------------------------------

**Pithru Tharpanam**

కర్కిడక వావు పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఈరోజు తెల్లవారుజామునే కేరళవ్యాప్తంగా వేలాది మంది భక్తులు పితృ తర్పణం (పూర్వీకులకు నివాళులు) అర్పించడం ప్రారంభించారు. మలయాళ మాసమైన కర్కిడకం వచ్చే అమావాస్య రోజును హిందూ సంప్రదాయంలో మరణించిన ఆత్మల శాంతి  ఆధ్యాత్మిక విముక్తి కోసం కర్మలు నిర్వహించడానికి అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. చాలా ఆలయాలలో ఈ ఆచారాలు తెల్లవారుజామున 3.30 గంటల నుండి ఉదయం 5 గంటల మధ్య ప్రారంభమయ్యాయి.

**NSD**

-------------------------------

**CHAR DHAM YATRA**

ఉత్తరాఖండ్ లో ప్రతికూల వాతావరణం నెలకొన్నప్పటికీ చార్ ధామ్ యాత్ర ఎలాంటి అంతరాయం లేకుండా సాగుతోంది. తీర్థయాత్ర రెండో దశ ప్రారంభమవుతుండటంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. కేదార్‌నాథ్, బద్రీనాథ్ ధామ్‌లలో పూజలు చేసేందుకు దేశవ్యాప్తంగా

ఉన్న భక్తులు అత్యంత ఎత్తైన ప్రదేశాలలో ఉన్న ఈ హిమాలయ పుణ్యక్షేత్రాలకు ప్రయాణం కొనసాగిస్తున్నారు. రుతుపవనాల వర్షాలను తట్టుకునేలా ఏర్పాట్లు పటిష్టంగా ఉన్నాయని, సందర్శకులందరికీ సురక్షితమైన సజావైన రాకపోకలు సాగేలా చూస్తున్నామని శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) ఛైర్మన్ హేమంత్ ద్వివేది ధృవీకరించారు. చార్ ధామ్ యాత్రలో ఉత్తరాఖ్‌లోని కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి యమునోత్రి అనే నాలుగు ప్రధాన తీర్థయాత్ర కేంద్రాలు ఉన్నాయి.

**NSD**

--------------------------------

**DURAND CUP**

ఫుట్‌బాల్‌లో, గౌహతిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈరోజు జరిగిన 135వ డ్యూరాండ్ కప్ గ్రూప్ ఎఫ్ చివరి మ్యాచ్‌లో నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ఎఫ్‌సీ1పై 3-1 తేడాతో ఘన విజయం సాధించి, గ్రూప్ దశలో అజేయ రికార్డుతో క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. ది హైలాండర్స్ ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి గ్రూప్ ఎఫ్ విజేతగా తమ గ్రూప్ దశ పోరాటాన్ని ముగించారు.

**NSD**

--------------------------------

**SHIMLA-TIBETANS HUNGER STRIKE**

షిమ్లాలోని చౌరా మైదాన్ వద్ద సుమారు 50 మంది టిబెటన్ పురుషులు, మహిళలు వృద్ధులు 24 గంటల నిరాహార దీక్ష శాంతి నిరసనను ప్రారంభించారు. టిబెటన్ ఉద్యమం పట్ల అంతర్జాతీయంగా శ్రద్ధ పెట్టాలని, అలాగే టిబెటన్ భాష, సంస్కృతి మతపరమైన గుర్తింపును దెబ్బతీసే ప్రయత్నాలని వ్యతిరేకించాలని రీజినల్ టిబెటన్ విమెన్స్ అసోసియేషన్, షిమ్లా ఆధ్వర్యంలో ఈ నిరసన జరుగుతోంది. నిన్న సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ప్రదర్శన ఈరోజు సాయంత్రం 4 గంటలకు ముగియనుంది. చైనీస్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా జులై 2 న న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయం వెలుపల ఆత్మహుతి చేసుకున్న లోబ్సాంగ్ రంగ్‌జెన్ జ్ఞాపకార్థం ఈ నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు నిరసనకారులు తెలిపారు.

**NSD**

-------------------------------

Home Minister Amit Shah is scheduled to move the Kerala (Alteration of Name) Bill, 2026 for consideration and passing in Rajya Sabha today to alter the name of Kerala. The Lok Sabha had passed the Bill yesterday. Rajya Sabha is also likely to take up the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026 for consideration and passing today. In the Lok Sabha the Mines and Minerals (Development and Regulation) Amendment Bill, 2026 will be tabled for consideration and passing. Yesterday, the proceedings of both the Houses of Parliament were once again disrupted following opposition uproar on various issues. Lok Sabha passed the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026 and The Rajya Sabha passed the Tribunals Reforms Bill, 2026.

India has reiterated that Arunachal Pradesh is an inalienable and integral part of India and nothing can change this indisputable reality. Briefing media in New Delhi yesterday, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, in matters relating to the border areas between India and China, New Delhi always emphasized that the maintenance of peace and tranquility in these areas is of utmost importance for the overall development of bilateral relations with China.

**[S/B-MEA ON POK ISSUE - 26 SECS]**

Prime Minister Narendra Modi will release the autobiography of former President Ram Nath Kovind, titled "Triumph of the Indian Republic: My Life, My Struggles", in New Delhi today. The Prime Minister will also address a gathering on the occasion. The autobiography offers a deeply personal account of former President Ram Nath Kovind's life journey, tracing his experiences, struggles and achievements from his early years to

his distinguished public life and eventual service as the 14th President of India. The book provides insights into the values, experiences and circumstances that shaped his journey and public service.

Thousands of devotees across Keralam began offering Pithru Tharpanam (ancestral homage) in the early hours today on the auspicious occasion of Karkkidaka Vavu. The new moon day in the Malayalam month of Karkkidakam is considered the most sacred day in Hindu tradition to perform rites for departed souls, seeking their eternal peace and spiritual liberation. The rituals started between 3.30 am and 5 am in most of the temples.

**CHAR DHAM YATRA**

The Char Dham Yatra is progressing without interruption despite the ongoing monsoon season, with enthusiasm among pilgrims remaining remarkably high as the second phase of the pilgrimage gets underway. Devotees from across the country continue to journey to the high-altitude shrines to offer prayers at Kedarnath and Badrinath Dham. Shri Badrinath-Kedarnath Temple Committee (BKTC) Chairman Hemant Diwedi confirmed that arrangements are holding up well against the seasonal rains, ensuring steady and safe movement for all visitors.The Char Dham Yatra includes the four major pilgrimage sites of Uttarakhand: Kedarnath, Badrinath, Gangotri and Yamunotri.

**SHIMLA-TIBETANS HUNGER STRIKE**

Around 50 Tibetan men, women and elderly members began a 24-hour hunger strike and peace protest at Chaura Maidan in Shimla, demanding international attention to the Tibetan cause and opposing what they described as efforts to undermine Tibetan language, culture and religious identity. The protest, organised by the Regional Tibetan Women's Association, Shimla, began at 4 pm today and is scheduled to conclude at 4

pm tomorrow. The protesters said the hunger strike was being held in memory of Lobsang Rangzen, who, according to the organisers, self-immolated outside the United Nations headquarters in New York on July 2 in protest against Chinese government policies.The protesters also raised concerns over the preservation of the Tibetan language, traditional religious practices and cultural identity, alleging that these were facing increasing pressure.The organisers said the protest was being conducted peacefully, with Tibetan flags and banners displayed at the venue. They appealed to people in Shimla and supporters of the Tibetan movement to express solidarity with the participants.

**DURAND CUP:** In Football, NorthEast United Football Club marched into the quarter-finals with a perfect record in the group stages after comfortably defeating FC1 by 3-1 in their final Group F fixture of the 135th Durand Cup at the Indira Gandhi Stadium in Guwahati today. The Highlanders completed their group-stage campaign with three wins from three matches to finish as Group F winners.